# సబ్ కలెక్టరేట్‌లో ఇఫ్తార్ విందు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ముస్లీం అధికారులు, ఉద్యోగులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ తోఫా మండలాల వారీగా పంపిణి చేస్తున్నామన్నారు. నియోజకవర్గానికి వెయ్యి జతల దుస్తులు వచ్చాయన్నారు. శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వంతో దేశ ప్రగతి ముడిపడి ఉందన్నారు. కార్యక్రమంలో ముఫ్తి మొహమ్మద్ ఇమ్రాన్, తహసీల్దార్లు శ్రీనివాస్, సరోజపావని, డిప్యూటీ తహసీల్దార్లు చాంద్ పాషా, ప్రవీణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఎండి.అబ్బాస్, సిబ్బంది అఫ్రోజ్, జమాల్, రామకృష్ణ, జానిపాషా, విలేకరులు ఖాజా హమీదొద్దిన్ ఉన్నారు.




ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి










వివరాలు మెయిన్‌లో

## ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధానికి వ్యతిరేకంగా, అలాగే పెరిగిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని పలుచోట్ల ట్రంప్,మోదీ దిష్టిబొమ్మల దహనం.

# కళాకారుల కృషితో పట్టణానికి గుర్తింపు

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కళాకారుల సమష్టి కృషితో పట్టణానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, పట్టణ సాంస్కృతిక కళాకేంద్రం సంయుక్తంగా నందిని అవార్డ్స్ 2026 పేరుతో నిర్వహించిన జాతీయ స్థాయి నాటక పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కళా సంస్కృతిని విస్తరించేందుకు సాంస్కృతిక కళా కేంద్రం బృందం చేస్తున్న సేవలు ఆదర్శనీయమన్నారు. వారికి అండదండగా ఉంటానని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేలా ప్రోత్సహిస్తానన్నారు. అనంతరం ఉత్తమ నాటికలు, రచన, దర్శకత్వం, సంగీతం తదితర విభాగాలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రామందర్‌రావు, అధ్యక్షుడు రామావతరాం, కార్యదర్శి పులి కృష్ణమూర్తిశర్మ, వెంకటలక్ష్మీ నారాయణశర్మ, సాయిలు, సత్యనారాయణచారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శైలజ, సరస్వతి, నాగమని, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్, రాజారం తదితరులు పాల్గొన్నారు.

**-ఉత్తమ నాటికలు ఇవే...** పద్యనాటిక విభాగంలో విజయవాడకు చెందిన డాక్టర్ రామన్ ఫౌండేషన్, శ్రీసాయిబాబా నాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ఖడ్గ తిక్కన ప్రథమ బహుమతి గెలుచుకోగా, ద్వితీయ స్థానంలో టీజీఈవ కళాక్షేత్రం, కర్నూలు కళాకారులు ప్రదర్శించిన సైసైరా నరసింహారెడ్డి, హైద్రాబాద్‌కు చెందిన శ్యామలాంబ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ కళాకారుల స్త్రీ సూక్తం నాటిక తృతీయ బహుమతిని గెలుచుకుంది. ఇక సాంఘీక నాటిక పోటీల్లో ఉత్తమ నాటికగా గుంటూరుకు చెందిన అభినయ ఆర్ట్స్ కళాకారులు ప్రదర్శించిన ఇంద్రప్రస్థం ప్రథమ స్థానంలో నిలవగా హైద్రాబాద్‌కు చెందిన గోవాడ క్రియేషన్స్ బృందం ప్రదర్శించిన అమ్మచెక్కిన బొమ్మ ద్వితీయ స్థానంలో నిలవగా తృతీయ స్థానంలో డాక్టర్ రామన్ ఫౌండేషన్, శ్రీ సాయిబాబా నాట్యమండలి ప్రదర్శించిన ఇది కొత్త నాటకం ఎంపికైంది.





## మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :**మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.సోమవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ,తెలంగాణ మైనారిటీస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద 40 రోజులపాటు శిక్షణ పూర్తి చేసుకున్న 56 మంది మైనారిటీ మహిళలకు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్,మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో నల్లగొండకు 1152 కుట్టు మిషన్లు మంజూరయ్యాయని,మొదటి విడతలో 56 మందికి 100 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్,డిప్యూటీ మేయర్ అమీర్ అలీ,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## దాడి ఘటనలో కేసు నమోదు

**ప్రజాపక్షం/చండూరు:** ఆదివారం సాయంత్రం చండూరు మున్సిపాలిటీలోని కస్తాల ఎక్స్ రోడ్డు జాగిరి టీ స్టాల్ వద్ద జరిగిన ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న సంఘటనలో ఫిర్యాదు దారుడు దోటి కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బెల్లంకొండ వినయ్ , మోగుదాల రవి తో పాటు మరికొంద మంది పై కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ జారీ చేసినట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఈ గొడువలో దోటి కిరణ్ స్నేహితులు సంగెపు నరేష్, దోటి శివ , భీమనపల్లి గణేష్ , సామ రాజు, దోటి నరేష్ , ఇడికూడ మోహన్ చెరుపల్లి వెంకన్న లు గాయపడినట్లు ఎస్ఐ తెలిపారు.

## ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

**ప్రజాపక్షం/చింతపల్లి :** మన సంస్కృతి సాంప్రదాయాలలో గ్రామ దేవతలకు విశిష్టమైన స్థానం ఉందని, ఊరి పొలిమేరలో ఉంటూ గ్రామాన్ని ప్రకృతి వైపర్యాల నుండి కంటికి రెప్పలా కాపాడుతారని అందుకే గ్రామ దేవతలను నిత్యం కొలుస్తూ వారి అనుగ్రహాన్ని పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవంలో సోమవారం రవీంద్రకుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేతావత్ బీల్యా నాయక్, మండల పార్టీ అధక్ష్యులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఉజ్జిని విద్యాసాగార్‌రావు, స్థానిక సర్పంచ్ చెన్నమ్మ లాలయ్య పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకుడు ఎల్లయ్య మృతి

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని కేతపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు, పల్లేటి ఎల్లయ్య అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎల్లయ్య మృతి పట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజచారి, మండల కార్యదర్శి సుదన బోయిన రమేష్ లు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా సిపిఐ లో పనిచేస్తూ గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన నాయకుడిగా పేరుపొందారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీ అభివృద్ధికి సేవలందించారు. మంగళవారం కేతపల్లి గ్రా మంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్, సర్వారం సింగిల్ విండో డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ సేవలు అభినందనీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్‌రైట్స్ డిఫెండర్ షేక్ హమీద్ అభివర్ణించారు. ప్రతి ఏడాది రంజాన్ మాసంలో పలు ముస్లీం కుటుంబాలకు ఆయన రంజాన్ కిట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారని అన్నారు. రంజాన్ కిట్ల పంపిణీ కోసం సహకారం అందిస్తున్న దాతలకు, మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారాలు రద్దు చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అంగన్‌వాడీ సెంటర్స్‌పై సర్పంచ్‌లకు ఇచ్చిన అధికారాలు రద్దు చేయాలని అంగన్‌వాడ్ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం పోరాడుతున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వ నిర్భందం ఆపాలని, ఇంట్లో ఉన్న అంగన్‌వాడీలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచడం సరైందికాదన్నారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయన మాట్లాడారు. ప్రతిపక్షములో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పోరాడే హక్కు అందరికి ఉందని, గృహ నిర్భందం, అరెస్టులను ఖండించిన ఆయన నేడు అరెస్టులు చేయించడం ఏమిటని ప్రశ్నించారు. అరెస్టు అయిన వారిలో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంతెనపల్లి సుజాత, బంగారు పద్మ, శారద, జ్యోతి, సావిత్రి తదితరులు ఉన్నారు.

## ఉగాది నుండి శ్రీరామనవమి వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఈనెల 19 ఉగాది నుండి 28 శ్రీరామ పట్టాభిషేకం వరకు జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజారులోని శ్రీవేదాంత భజన మందిరంలో శ్రీసీతారామచంద్ర స్వామి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి సోమ సుమన్‌లు తెలిపారు. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది దంపతులకు ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి మాట్లాడారు. 74వ వార్షికోత్సవంతో పాటు శ్రీసీతారామ చంద్ర స్వామి వారి నవరాత్రి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. ఉత్సవాల సందర్భంగా పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

## గాలికుంటు టీకా

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** జాతీయ గాలి కుంటూ నివారణ టీకా కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని చెట్లముకుందాపురం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా 112 పశువులకు టీకాలు వేశారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ అనంతుల వెంకన్నతో కలిసి గ్రామ సర్పంచ్ పొనుగోటి నరేందర్ ప్రారంభించారు. వార్డు మెంబర్లు భవాని, కృష్ణ, సంధ్య, సైదులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నేర రహితసమాజాన్ని నిర్మూలించేందుకు కృషి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** నేర రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో సర్పంచులు కృషి చేయాలని బోనగిరి డిఎస్పి రవీందర్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల సర్పంచులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సంఘవిద్రోహశక్తులను అరికట్టేందుకు కృషి చేయాలని గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసు వారికి వెంటనే సమాచారం అందించాలన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఆయన తెలిపారు. గ్రామాల్లో మెయిన్ చౌరస్తాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరం చేసిన వారిని వెంటనే గుర్తించేందుకు అవకాశం ఉంటుందని ఆయన సర్పంచులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బుర్ర రమేష్, కొమిరే శ్రీకాంత్, బద్దం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ మున్సిపాలిటిని అభివృద్ధి పదంలో ఉంచుతామని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని పూసల కమ్యూనిటి హాల్‌లో 27వ వార్డు ప్రజలు నూతనంగా ఎన్నికైన చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్ రావు, 17వ వార్డు కౌన్సిలర్ బెల్లంకొండ సంధ్య అమర్, 26వ వార్డు కౌన్సిలర్ బెల్లంకొండ లలిత శ్రీనివాసులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డులలో మౌళిక సదుపాయల కల్పనకు మున్సిపాలిటి పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ యశోధ, బెల్లంకొండ రమేష్ నాగరాణి, బెల్లంకొండ ఎల్లయ్య, యరగాని సురేష్, హిమబిందు, మట్టమ్మ, ఉపేందర్, ఉమా, చెన్నూరి శ్రీను, పద్మ, వెంకటమ్మ, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థికి ఆరోగ్యం పట్ల అవగాహన అవసరం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రతి విద్యార్థి తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధతోపాటు అవగాహన కూడా చాలా ముఖ్యమని జిల్లా వ్యాధి నిరోధక పీక టీకాల అధికారి డా.రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భూదాన్ పోచంపల్లి మండల వైద్యాధికారిని డా.శ్రీవాణి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జలాల్పూర్‌లోని కస్తూర్బా బాలికల పాఠశాల, మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలుర కళాశాల దేశ్ముఖిలోని విద్యార్థినీ, విద్యార్థులకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ హెల్త్ మిషన్ కార్యక్రమానికి హాజరయ్యి విద్యార్థిని, విద్యార్థులకు ఆరోగ్యం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు డాక్టర్ స్వాతి గైనకాలజిస్ట్, డాక్టర్ వెంకటేశ్వర్లు పీడియాట్రీషియన్, డాక్టర్ స్వప్న ఆప్తమాలజిస్ట్, శ్రీలక్ష్మి డెంటల్ స్పెషలిస్ట్ డా.దీపక్ ఆర్‌బిఎస్‌కే మెడికల్ ఆఫీసర్‌లు విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, జలాల్పురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం డా.రంజిత్ కుమార్, హెల్త్ సూపర్వైజర్లు అరుంధతి, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్ బాబు, అనురాధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బుకింగ్ కానీ హెచ్‌పి గ్యాస్ సిలిండర్లు




**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్నప్పటికీ సరఫరా కాకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుకింగ్ చేసిన తర్వాత రోజులు గడుస్తున్న సిలిండర్లు అందక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గృహినీలు వంటకు గ్యాస్ లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. వినియోగదారులు ఆన్లైన్ ఫోన్ ద్వారా బుకింగ్ చేసుకున్నప్పటికీ డెలివరీ ఆలస్యం అవుతుందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో అయితే బుకింగ్ స్టేటస్ బుక్ కాలేదు అని చూపిస్తుండడంతో ప్రజలు మరింత ఆందోళనకు గురవుతున్నారు. గ్యాస్ ఏజెన్సీలు పలుమార్లు ఫోన్ చేసిన సరైన సమాధానం ఇవ్వడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం సిలిండర్లు అందకపోవడంతో చాలామంది కట్టెల పొయ్యిలు ప్రత్యామ్నయ మార్గాలపై ఆధార పడాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని బుక్ చేసిన వెంటనే సిలిండర్లు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులను వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## స్వయం ఉపాధికి సమ్మర్ ఉచిత సాంకేతిక శిక్షణ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం జలాల్‌పురంలోని స్వామి రామానంద తీర్థ శిక్షణ సంస్థలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ తెలంగాణ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ ఉచిత సాంకేతిక శిక్షణకు అర్హులైన యువతీ యువకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. 45 రోజుల స్వల్పకాలిక ఉచిత శిక్షణకు ఇంటర్, పదవ తరగతి అర్హత కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 23 లోగా అప్లై చేసుకోవాలని సంస్థ డైరెక్టర్ కిషోర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బేసిక్ కంప్యూటర్ (ఇంటర్), ఎలక్ట్రీషియన్ హౌస్ వైరింగ్, సిసి టీవీ, సెల్ ఫోన్ రిపేరింగ్, ఆటో మొబైల్ శిక్షణకు పదవ తరగతి అర్హత.ఆసక్తి అర్హత గల అభ్యర్థులు రూ 1000 రిజిస్ట్రేషన్ ఫీజు,హాస్టల్ భోజన వసతి కోసం నెలకు రూ.4 వేలు చెల్లించాలి. ఒరిజినల్ సర్టిఫికెట్స్ జిరాక్స్ సెట్, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ ఫోటోలు, ఇన్ కమ్ సర్టిఫికెట్‌లు జత చేసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభమైనవని వేసవి శిక్షణ కాబట్టి పోటీ ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాల కోసం ఫోన్ నంబర్లకు 9133908000, 9133908111, 9133908222, 9948466111 సంప్రదించవచ్చు.

## యుద్ధం ఆపించండంటూ ఐక్యరాజ్యసమితికి లేఖలు



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణానికి చెందిన తేజ విద్యాలయ విద్యార్థులు అమెరికా, ఇజ్రాయల్ కలిసి ఇరాన్ మీద చేస్తున్న యుద్ధను ఆపిచేయించాలని ఐక్యరాజ్య సమితి సెక్రటరి జనరల్ ఆంటోనియా ఘుట్టెరస్‌కు లేఖలు రాయడం జరిగిందని ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు లేఖలలో రాసిన విధంగా యుద్ధం వల్ల సామాన్య ప్రజలు, చిన్నారులు చనిపోవడం, ఎంతో మంది వికలాంగులు కావడం, నిర్వాసితులుగా మారడం జరిగిందని ఈ లేఖలలో పేర్కొన్నారు. భారతదేశంలోకూడా యుద్ధ ప్రభావం కనపడుతుందని ముఖ్యంగా గ్యాస్, ఇందన వనరుల కొరత ఏర్పడిందని, దీని మూలంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని రాశారు. అకాడమిక్ సహయకులు జోస్ సామ్యూల్, ఆంగ్ల ఉపాధ్యాయులు మహ్మద్ అరీఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యుద్ధాన్ని ఆపి ప్రపంచ శాంతి నెలకొల్పాలి




**ప్రజాపక్షం/కోదాడ:** అమెరికా, ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్‌పై చేస్తున్న యుద్ధాన్ని నిరసిస్తూ తెలంగాణ ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ భవనం నుంచి ర్యాలీగా బయలుదేరి ప్రపంచ శాంతి వర్థిలాల్లి అంటూ, యుద్దోన్మాదం నశించాలని నినాదాలు చేస్తూ ప్రధాన రహదారిపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోదాడ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతరామయ్య ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచమంతా వసుదైక కుటుంబంలా కలిసి ఉన్న ఈ తరుణంలో యుద్ధం అన్ని అనేక రకాల ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాస రావు, రఘువరప్రసాద్, తమ్మనబోయిన వీరబాబు, వి.జానయ్య, భ్రమరాంబ, గులాం ఎస్‌దాని, హాజీనాయక్, భూపాల్‌రెడ్డి, బాలే మియా, మణిరామ్ పాల్గొన్నారు.

## బస్సు డ్రైవర్లు భద్రతా నియమాలు పాటించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** బస్సు డ్రైవర్లు భద్రతా నియమాలు, ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆర్‌టిసి డిపో నందు బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగంగా వెళ్ళకుండా నిదానంగా వెళ్ళాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్, ఆర్‌టిసి సిబ్బంది పాల్గొన్నారు.






## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**ప్రజాపక్షం/కోదాడ:** విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని షీటీం ఎస్సై మల్లేష్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణ పరిధి కోమరబండ శివారులోని మహాత్మజ్యోతిరావు పూలే తెలంగాణ బాలుర గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సెల్‌ఫోనును విజ్ఞానం, విద్య కోసం వినియోగంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, మహిళ కానిస్టేబుల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోతుల బెడద నుండి కాపాడండి

**ప్రజాపక్షం/వలిగొండ :** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బోళ్ళ సుదర్శన్ ఆధ్వర్యంలో వలిగొండ పట్టణ కేంద్రంలో కోతులు కుక్కల బెడద నుండి వలిగొండ ప్రజలకు విముక్తి కలిగించాలని ప్రభుత్వ ఆస్పత్రిలో రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని 24 గంటల వైద్య సదుపాయం కల్పించాలని స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బంధారపు లింగస్వామి గౌడ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.


## వాటర్ డిస్టిబూటర్ పంపిణీ



**ప్రజాపక్షం/బీబీనగర్ :** జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్లోల్ల శ్యామ్ గౌడ్ జన్మదిన సందర్భంగా వచ్చే వేసవి కాలము దృశ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాటర్ డిస్టిబూటర్ పంపిణీ చేశారు. అనంతరం రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి, గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య పాల్గొన్నారు.

## మంగమ్మ మృతికి ప్రముఖులు నివాళులు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మాధవరం కలాన్ గ్రామానికి చెందిన మామిడి రమేష్ తల్లి మామిడి మంగమ్మ అనారోగ్యంతో మృతిచెందారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు కట్ట ప్రభాత్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సర్వయ్య , తాజేశ్వర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.



# ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తా



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పేద ఆర్యవైశ్యల అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవరశెట్టి సత్యనారాయణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా ఆర్యవైశ్యుల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నానన్నారు. త్వరలో జరుగు సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నందున ఒక్కసారి అవకాశం ఇచ్చి సహకరించాలని కోరారు. గతంలో స్వర్గీయ మీలా సత్యనారాయణ, మొరిశెట్టి సత్యనారాయణ, ఉప్పల రామమూర్తిలు పోటీ చేస్తానన్న ప్రతిసారీ ఎదో ఒక కారణంతో ఇతరులకు అవకాశం ఇస్తూ వచ్చానని గుర్తు చేసుకున్నారు. త్వరలో జరగబోయే పట్టణ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకునే విధంగా ఆర్య వైశ్య ప్రముఖులు కృషి చేయాలని అభ్యర్థించారు. ఇప్పటి వరకు సుమారు 300 మంది పేద ఆర్యవైశ్యుల వివాహం నిమిత్తం సహాయ సహకారాలు అందించానని తెలిపారు. సుమారు 200 మంది పేద ఆర్యవైశ్యులు మరణిస్తే వారి దహన సంస్కారాల్లో పాల్గొని ఆర్థిక, శారీక సహాయ సహకారాలు అందించానన్నారు. ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# కౌన్సెలింగ్ పేరుతో పోలీసుల వేధింపులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** కోర్టులో విడాకుల కేసు నడుస్తున్నప్పటికీ కౌన్సెలింగ్ పేరుతో పోలీసులు వేధింపులకు గురిచేస్తున్నారని నల్లగొండ మండలం అప్పాజీపేట గ్రామానికి చెందిన సంద శ్రవణ్ ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం నల్లగొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ 2022లో మిర్యాలగూడకు చెందిన దాసరి మౌనికతో తన వివాహం జరిగిందని, వివాహం అనంతరం సుమారు ఆరు నెలల పాటు తమ కాపురం సజావుగా సాగిందని తెలిపారు. అనంతరం తన భార్య సోదరుడు దాసరి నరేష్ అవసరమని చెప్పి తన వద్ద నుంచి రూ.1.10లక్షలు అప్పుగా తీసుకున్నాడని చెప్పారు.ఆ డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో తన భార్య పుట్టింటికి వెళ్లిందని,ఈ విషయంపై తనకు తన బామ్మర్దితో వివాదం తలెత్తిందన్నారు. దినిపై డీజీపీకి,హెచ్ఆర్‌సీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు న్యాయం జరగలేదని చెప్పారు. పోలీసుల వేధింపులు తాళలేక తన భార్య నుండి విడాకులు కావాలని కోర్టులో కేసు వేశానని,ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ నల్లగొండ, మిర్యాలగూడ పోలీసులు 498 కేసు పేరుతో తనను భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కౌన్సెలింగ్ పేరుతో వేధింపులకు గురిచేస్తున్న పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీని విజ్ఞప్తి చేశారు.

# మార్కెట్‌లో పని కల్పించాలని దడువాయిల ధర్నా



**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ వ్యవసాయ మార్కెట్‌లో దడువాయిలకు పని కల్పించాలని కోరుతూ దడువాయి కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నా సోమవారం ఐదో రోజుకు చేరింది.మార్కెట్‌లో లైసెన్స్ కలిగిన దడువాయిలను పక్కనపెట్టి నిమ్మకాయ మార్కెట్‌లో దడువాయిలు చేయాల్సిన పనులను ప్రైవేట్ వ్యక్తులతో చేయిస్తున్నారని కార్మికులు ఆరోపించారు.మార్కెటింగ్ యాక్ట్ 196369, బైలా నం. 33/3, రూల్ 57 ప్రకారం తాము క్రయ విక్రయాల వద్ద తూకం వేయడం, లావాదేవీల నమోదు వంటి బాధ్యతలు నిర్వర్తిస్తూ రైతులు, కమిషన్ దారులకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. నిమ్మకాయ మార్కెట్‌లో పని కల్పించడంతో పాటు యాసంగి,వానాకాలం ధాన్యం కొనుగోలు సమయంలో పీఏసీఎస్, ఐకేపీ కేంద్రాల్లో కూడా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.సమస్య పరిష్కారం అయ్యే వరకు ధర్నా కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు. ధర్నాకు సీపీఎం జిల్లా నాయకులు బొజ్జ చిన వెంకులు,రాచకొండ వెంకన్న,సీఐటీయూ జిల్లా నాయకులు వంటేపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య,కెవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటేపాక కృష్ణ,ఏర్పుల తాజేశ్వర్,బండమీది ఎల్లయ్య తదితర కార్మిక సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

## శంకుస్థాపనలు

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని తంగెళ్ళగూడెం గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు రూ.5లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం, సంఘబంద కార్యాలయ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు, స్థానిక సర్పంచ్ పందుల వెంకటేశ్వర్లుతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నరేష్, బల్లూరి అంజయ్య, జంగిలి వెంకటేశ్వర్లు, నాయకులు అమృత రెడ్డి, రాము, ఎల్లయ్య పాల్గొన్నారు.



## ఓంకార్ పాత్ర ప్రజలు ఏనాడు మరువలేరు

**ప్రజాపక్షం/మోతె :** ఉమ్మడి రాష్ట్రంలో ఓంకార్ పాత్ర ప్రజలు మరువలేరని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఈనెల 17న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో చట్టసభలలో ఓంకార్ పాత్ర అనే అంశంపై జరిగే సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సభకు ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పవన్, భద్రమ్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.





## 32 సిలిండర్లు సీజ్

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోని హోటల్స్, దాబాలు, రీఫిలింగ్ కేంద్రాలలో అక్రమంగా డెమోస్టిక్స్ సిలిండర్స్ వినియోగిస్తున్న వారిపై సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 32 డెమోస్టిక్ సిలిండర్స్ సీజ్ చేసి వారిపై 6ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ దారులలో సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ ఆర్ జ్యోతి అధికారులు ఏ దీపక్ ఆర్ సైదులు గౌడ్ ఎండి ముక్తార్ ఎస్ డి మోవీన్ రెవిన్యూ ఇన్స్పెక్టర్స్ ఏ సైదులు కుమార్ టాస్కోఫర్స్ సిబ్బంది వి సైదులు పాల్గొన్నారు.

## యాట మధుసూదన్‌కు ఘన సత్కారం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో ఉపాధ్యాయుడు యాట మధుసూదన్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఆదివారం రాత్రి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి హాజరై ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణానికి పునాది వంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి యుటిఎఫ్ నాయకులు పెరమళ్ళ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్య పెన్షన్ హామీ నెరవేర్చాలని ఎమ్మార్వోకు వినతి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు, వృద్ధులకు పెన్షన్ హామీలు వెంటనే నెరవేర్చాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వోకు మెమోరండం ఇచ్చారు. మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు డబ్బికారి సాయిష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గూడూరి నర్వోత్తమ్ రెడ్డి నర్వోత్తమ్ రెడ్డి హాజరయ్యి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన రైతులకు రుణ మాఫీ మరెన్నో హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. జిల్లా అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎం శివ పోచంపల్లి ఒకటో వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ మంజుల లింగస్వామి మల్లేష్‌పాల్గొన్నారు.

## సభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎంసిపిఐయు వ్యవస్థాపకులు, ఏపూరు ఎర్ర సూర్యుడు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి వారోత్సవాలలో భాగంగా ఈనెల 17న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో చట్టసభలలో ఓంకార్ పాత్ర అనే అంశంపై జరిగే సభను జయప్రదం చేయాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం వద్ద సభ కరపత్రాల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, నాయకులు శీను, ఉమేష్, సుధీకర్, ఓంకార్, రాజు, వీరయ్య, కోటయ్య, ఉగ్రయ్య, లింగయ్య పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల చట్టపర పరిష్కారానికి తక్షణ కృషి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రజల సమస్యల చట్టపర పరిష్కారానికి అధికారులు తక్షణ కృషి చేయాలని జిల్లా ఎస్పి కె నరసింహ సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రజల సమస్యలపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు బరోసా కల్పించాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజలు నేరుగా పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని కోరారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమన్నారు.

## కుట్టు శిక్షణతో ఉపాధి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి లభిస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ చింతమల్ల రమేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 15వ వార్డులో సెర్ఫ్, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు మహిళా సంఘాల సభ్యులకు జరిగిన కుట్టు శిక్షణ ముగింపు సందర్భంగా సర్టిఫికెట్లను ప్రధానం చేసి మాట్లాడారు. జిల్లాలో సూర్యాపేటలో 40 మంది, హుజూర్‌నగర్‌లో 40 మంది చొప్పున మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వీరితోపాటు ఈనెల చివరి వరకు మొత్తం 300 మంది మహిళలకు కుట్టు శిక్షణలో మెలుకువలు నేర్పి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్‌లను కుట్టి జీవనోపాధి పొందేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ నవ్య, సభ్యులు పాల్గొన్నారు.

## మంటల్లో కాలిన కారు

**ప్రజాపక్షం/మోతె :** కారు, బైకు మంటల్లో కాలి బూడిదైన సంఘటన ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో మండలంలోని అన్నారిగూడెం గ్రామానికి చెందిన అంకిరెడ్డి మల్లయ్య నివాసంలో చోటుచేసుకుంది. అప్పుడే ప్రయాణం చేసి వచ్చి కారును ఆపి రాత్రివేళ ఇంట్లో నిద్రిస్తుండగా అకస్మాత్తుగా జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక కారు, పక్కనే ఉన్న బైక్ పూర్తిగా కాలిపోయాయి. అప్రమత్తమైన మల్లయ్య కుటుంబ సభ్యులు మంటలు ఆర్పివేసినట్లు బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. జరిగిన ఘటనపై రెవెన్యూ, పోలీసు సిబ్బంది పరిశీలించి పంచానామా చేసి నష్టంపై అంచనా వేశారు.



## క్యాంపస్ ఏకో బజార్




**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలనందు జ్యూట్ బ్యాగుల తయారీ పై, పేపర్ క్రాఫ్ట్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రహత్కాణం మాట్లాడుతూ యువతీ యువకులు స్వశక్తితో ఎదగడానికి జ్యూట్ బ్యాగులు తయారీ చాలా ఉపయోగపడుతుందని, దాని ద్వారా తమ యొక్క ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జ్యూట్ బ్యాగుల మేకర్ శైలజ మాట్లాడుతూ జ్యూట్ బ్యాగుల అల్లికపై, వాటి మార్కెటింగ్ పై విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ జే.చిన్నబాబు, డాక్టర్ సునీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం.అనిత, టి.శ్రీనివాసులు, డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రవీందర్రావు, డాక్టర్ రాచమళ్ళ శ్రీనివాస్, ఏ.ఓ. జీ.కరుణాకర్, అమర్, జె.నరేష్, ఏ. ఆంజనేయులు, రాధిక, రవి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం



**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం దుబ్బాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వపరిపాలనతో అలరింపచేశారు. కలెక్టరుగా రావుల శివరాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా గుండాల వైష్ణవి, విద్యాశాఖ మంత్రిగా జి.అక్షయ, ఎంఎల్ఏగా కంబాలపల్లి నిత్యశ్రీ, డీఈవోగా దాసరి కాలేబ్, ఎంఆర్ఓగా మద్దె గళ్ళ నిహారిక, ఎంఈఓగా జి.శ్రీనిత్య, సర్పంచ్‌గా సింగారపు హర్షవర్ధన్‌లు తమ తమ బాధ్యతలను నిర్వర్తించి ఆకట్టుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులు గ్రామ సర్పంచ్ గట్టు నర్సింహ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొలను లలిత మాట్లాడుతూ విద్యార్థులైన మీరు గొప్ప పౌరులుగా ఎదిగి దేశానికి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని, విద్యే గొప్ప పునాదితో బాగా చదువుకుని అందరు ఉన్నత స్థితికి చేరాలని హితబోధ చేశారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులనందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండాల రమేశ్, ఏఏబిసి చైర్మెన్ తుమ్మల పల్లవి, ఉపాధ్యాయులు పి.రేణుక, డి.ధనమ్మ, రవి, వాలంటీర్లు సుస్మిత లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## పలు పనులు పరిశీలించిన సర్పంచ్



**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో 99 రోజుల ప్రభుత్వ కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ పలు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల చదువు, పరిశుభ్రత భోజన మెనూ వంటి పలు అంశాలపై పాఠశాల సిబ్బందికి ఉపాధ్యాయ బృందానికి విద్యార్థిని, విద్యార్థులకు తగు సూచనలు చేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకి పౌష్టికాహారం అందించాలని పిల్లల ఆరోగ్యం పట్ల తగు సలహాలు సూచనలు, తల్లిదండ్రులకు అంగన్వాడి టీచర్స్ వివరించాలని పలు అంశాలు తెలియజేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బైకాని ఉమా మహేష్ యాదవ్, వార్డ్ మెంబర్స్ గోగు ప్రమీల రమేష్, కనుక మల్లేశం, మేడి ఆంజనేయులు దేవి, నేరటి మానస సురేష్, కడారి పావని పాపయ్య, గోగు సురేష్, చిరగోని కల్పన నవీన్ పాల్గొన్నారు.

## కేంద్రం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసింది



**ప్రజాపక్షం/చివ్వెంల :** అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మొత్తం చటాన్ని నిర్వీర్యం చేసిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు మొఖము ఆధారిత ఫోటో వల్ల ఇబ్బందులు పడుతున్నారని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేవని, పాత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 17న చివ్వెంల ఎంపిడిఓ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇట్టమల్ల స్టాలిన్, బొప్పని సులేమాన్, కూలీలు, సరిత, స్వప్న, సువార్త, కవిత, కలమ్మ, నర్మద పాల్గొన్నారు.

## శుభ్రత, అభివృద్ధి పనులు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా నాలుగో వార్డులో మున్సిపల్ సిబ్బంది వాటర్ హెడ్ ట్యాంకును శుభ్రపరచి డ్రైనేజీలను శుభ్రం చేశారు. సంతోష్‌నగర్ కాలనీలో ఎమ్మెల్యే వేముల వీరే శం సహకారంతో జరుగుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులను మున్సిపల్ కౌన్సిలర్ సుకన్య శ్రీనివాస్ పరిశీలించారు.



## హామీలను అమలు చేయాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతులకు రైతు భరోసా, నిరుద్యోగ భృతి, రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తుని అందించాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి, కిసాన్ మోర్చాల జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, పుల్లయు గూడెం సర్పంచ్ రామలింగయ్య పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన




**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని వెల్లంకి గ్రామంలో ఇండియన్ ఆయిల్ కంపెనీ వారి సౌత్ ఈస్టన్ ప్రాంత పైపులైన్ లెవెల్ థర్డ్‌లో భాగంగా ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహించారు. అకస్మాత్తుగా పైప్ లైన్ నుంచి గ్యాస్ లీక్ అయి, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలని రైతులకు, స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆర్.బీకూ, డ్రైవర్ ఆపరేటర్ ఎన్.కాశీరాం, ఫైర్ ఫైటర్స్ ఏ.కృష్ణ, మధు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి రాముడికి చేనేత కళాకారుల పట్టు వస్త్రాలు



**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన చేనేత కళాకారులు భద్రాది రామయ్య కళ్యాణ మహోత్సవానికి చేనేత పట్టు వస్త్రాలు గ్రామ చేనేత కళాకారుల చేతి నైపుణ్యంతో నేసినా వస్త్రాలు పుణ్యక్షేత్రానికి ఇవ్వడానికి బోగారం గ్రామ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ తన వంతు సహకారం అందిస్తున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం దేవాలయం ఈవో దామోదర్ రావు పట్టు వస్త్రాలు తయారు చేసే చేనేత మగ్గాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చేనేత కళాకారుల సంఘం అధ్యక్షులు రాపోలు గణేష్, ఎలగందుల కరుణాకర్, గుర్రం శ్రీనివాస్, గుర్రం సంతోష్, మిర్యాల సురేందర్, నేరటి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు సన్మానం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం తుర్కపల్లి మండలంలోని, తిరుమలపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం జరిగిందని గ్రామ సర్పంచ్ దొనికెన రేణుక వెంకటేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నూకల శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు వంగ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.





## క్యాలెండర్‌ను ఆవిష్కరణ

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** దివ్యాంగుల ఉద్యోగుల సంక్షేమ సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొంగల మధుబాబు, ప్రధాన కార్యదర్శి మహేష్, గౌరవ అధ్యక్షులు సీతయ్య, సైదులు, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## పంచాంగం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు మంత్రమూర్తి శంకరమూర్తి, కార్యదర్శి పులి అచ్యుతరామశర్మల ఆధ్వర్యంలో దూపదీప నైవేద్య అర్చక సంఘ రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, చెర్వుగట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మల చేతుల మీదుగా నూతన పంచాగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘం సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## నివేదికతో ఉపాధ్యాయ గౌరవానికి భంగం




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** విద్యాకమిషన్ చైర్మన్ సమర్పించిన నివేదికలో టీచర్లకు జీతాలు ఎక్కువగా ఉన్నాయనే అంశాన్ని పతాక శీర్షికగా ప్రచురించడం ద్వారా ఉపాధ్యాయుల గౌరవానికి భంగం వాటిల్లిందని తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొద్నాల రాజశేఖర్ అన్నారు. సోమవారం పట్టణంలోని సరస్వతి విద్యానిలయంలో జరిగిన జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పూర్తిస్థాయి జిల్లా కమిటిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, జిల్లా అధ్యక్షులు యామా రమేష్, ప్రధాన కార్యదర్శి జూలకంటి వెంకట్ రెడ్డి, నాయకులు పర్వతం సంధ్యారాణి, హరిప్రసాద్, తాటికొండ రవీందర్ పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు

**ప్రజాపక్షం/మర్రిగూడ :** వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాంరెడ్డిపల్లి సర్పంచ్ లపంగి నరసింహ అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ వద్ద గ్రామ సభనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగు నీటితో పాటు స్థానిక నీటిని సైతం పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నజీరా వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆదాయం లెక్కింపు



**ప్రజాపక్షం/చండూరుః** 27ఫిబ్రవరి నుండి 6మార్చి 2026 వరకు జరిగిన తుమ్మలపల్లిలోని శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ద్వార వచ్చిన ఆదాయాన్ని సోమవారం లెక్కించగా మొత్తం రూ.లు 18లక్షల 8వేల 120 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. అదే విధంగా భక్తులు హుండీలో వేసిన మిశ్రమ వెండి , మిశ్రమ బంగారాన్ని దేవాలయ హుండీలో ఉంచారు. కొబ్బరి కాయల వేలం ద్వార రూ.లు 4లక్షల 50వేలు , లడ్డు పులిహోర ద్వార రూ.లు 3లక్షల 60వేలు , కొబ్బరి చిప్పల సేకరణ ద్వార రూ.లు 65వేలు , ఫోటోల ద్వార రూ.లు 18వేల 5వందలు , తో పాటు పూజా టికెట్ల ద్వార రూ.లు 2లక్షల 16వేల 198 , హుండీల భక్తులు సమర్పించిన రూ.లు 2లక్షల 81వేల 248 , స్వామి వారి కళ్యాణ కట్నాల ద్వార రూ.లు 2లక్షల 10వేల 447, స్వామి వారి రథోత్సవం కట్నాల ద్వార రూ.లు 2లక్షల 6వేల 727 తో మొత్తం రూ.లు 18లక్షల 08వేల 120 ఆదాయం సమకూరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్యా రామలింగారెడ్డి, తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ బోయపల్లి రాజేష్ గౌడ్, ఆలయ ఇన్స్పెక్టర్ బి. సుమతి, ఉప సర్పంచ్ కురుపాటి నిర్మల లక్ష్మణ్ , జిపిఓ ఎస్కె రిజ్వీన్‌బాబ , పంచాయితీ కార్యదర్శి ఎన్ .కిరణ్ కుమార్ , ఏఎస్ఐ వెంకన్న, ఆలయ ధర్మకర్తలు బోయపల్లి రాములు గౌడ్, కురుపాటి వెంకటమ్మ ముత్తయ్య పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీక రంజాన్ మాసమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ మైనార్టీ నాయకులు షైక్ సయ్యద్ తన నివాసంలో ముస్లీం సోదురలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కులం, మతం ఏదైనా మనమంతా ఒక్కటే అన్న భావన ఇక్కడ కనిపిస్తోందన్నారు. షైక్ సయ్యద్ ప్రతి ఏటా ఇలా అందరిని కలిపి విందు ఇవ్వడం అభినందనీయమన్నారు. మండల ఎస్ఐ కాస్తాల గోపి మాట్లాడుతూ ఇలాంటి పవిత్రమైన కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని, మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వగ్గు రవి, ముస్లీం మత పెద్దలు ఇమామ్ సాహెబ్, మొగల్ సబ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులోకి నాణ్యమైన సరుకులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణ ప్రజలు నాణ్యమైన నిత్యావసర సరుకులను సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి సూచించారు. సోమవారం పట్టణంలోని బీటీఎస్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌కె సూపర్ మార్కెట్ను మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఒకే చోట నాణ్యమైన నిత్యావసర సరుకులు అందుబాటులో ఉండే విధంగా ఆర్కే సూపర్ మార్కెట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.మార్కెట్‌లో అన్ని రకాల సరుకులు హోల్ సేల్ ధరలకే అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యాపార సంస్థలు నాణ్యమైన సరుకులు అందించి ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,నిర్వాహకులు ఎస్కే అబ్దుల్ కరీం సాబ్,కార్పొరేటర్లు సయ్యద్ సమ్మద్ ఇబ్రహీం,పున్న జ్ఞానేశ్వరి గణేష్,షేక్ సలీం,ఆశ బేగం,హుస్సేన్ సాబ్, యాస్మిన్ సుల్తానా,అబ్దుల్ షరీఫ్,లతీఫ్ భాష తదితరులు పాల్గొన్నారు.

# నిరాహార దీక్షకు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దతు




**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకలకు పెంచి 40 కోట్ల బడ్జెట్ అసెంబ్లీ సమావేశంలో విడుదల చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక నిరాహార దీక్షకు పూనుకున్న మండల కమిటీ సభ్యులను పూల మాలలు వేసి వారి దీక్షకు మద్దతుగా ఒకరోజు సంఘీభావంలో పాల్గొంటూ రాష్ట్ర కమిటీ సభ్యుడు గాజుల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు మాట్లాడుతూ ప్రతిరోజు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి 400 మంది ఒపి ద్వారా వైద్యం కోసం వచ్చేవారు. 30 పడకల ఆసుపత్రి ఉండడం వలన వారికి వైద్యము అందుటలేదు ప్రతి విషయానికి నల్లగొండకు హైదరాబాదుకు రాస్తున్నారు కావున ప్రభుత్వం ఆలోచించి బడ్జెట్లో 40 కోట్లు కేటాయించి ఆస్పత్రిని 100 పడకలుగా పెంచాలని, డాక్టర్లను నియమించాలని నిరాహార దీక్ష చేస్తున్న సిపిఎం మండల కమిటీ సభ్యులకు మద్దతు తెలుపుతూ కల్లుగీత కార్మిక సంఘం పూర్తిగా దీక్షలు విజయవంతం కావాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు కునూరు మల్లేశం, కోశాధికారి మునుకుంట్ల లెనిన్, పల్లె సత్యం, తోర్పునూరి శ్రీనివాస్, గుండాల ప్రసాద్,కూనూరు గణేష్, అంతటి సత్తయ్య, బావండ్లపల్లి సత్యం, అంతటి నరసింహ, తాళ్లపల్లి జితేందర్, గుడిసె మల్లేశం, గంగాదేవి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ వాల్యుయేషన్ రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గత సంవత్సరం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షా పేపర్ల స్పాట్ వాల్యుయేషన్ రెమ్యూనరేషన్ ఏడాది పూర్తయినా చెల్లించకపోవడం విచారకరమని వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరద్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏడాది క్రితం పదవ తరగతి విద్యార్థుల పేపర్లను దిద్దించిన విద్యాశాఖ యంత్రాంగం ఏడాది పూర్తయినా రెమ్యూనరేషన్ చెల్లించకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికే స్పాట్ వాల్యుయేషన్‌లో పాల్గొన్న ఉపాధ్యాయుల వివరాలు, పేపర్ దిద్దిన లెక్కలు విద్యాశాఖ అధికారుల వద్ద ఉన్నందున వెంటనే ఉపాధ్యాయుల ఖాతాలో పాత బకాయిలు జమ చేయాలని కోరారు.

## ఆటో ఆపినందుకు... కాలువలో దూకిన ఆటో డ్రైవర్!



**ప్రజాపక్షం/హాలియా:** పరిమితికి మించి ప్రజలను ఆటోలెక్కించుకొని ప్రమాదంగా వెళుతున్న ఒక ఆటోను హాలియా పోలీసులు ఆపగా అతను పోలీసులను బెదిరించేందుకు పక్కనే ఉన్న ఎడమ కాలువలో దూకి ఆత్మహత్యాయత్నం చేసుకోబోయిన సంఘటన సోమవారం హాలియాలో చోటుచేసుకుంది.సంఘటనకు సంబంధించిన వివరాలు ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపిన ప్రకారం సోమవారం సాయంత్రం హాల్యా పోలీస్ స్టేషన్ సమీపంలో ఎడమ కాలువ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు.ఈసమయంలో చలమారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాసుల రమేష్ అనే ఆటో డ్రైవర్ తన ఆటోలో పరిమితికి మించి 16 మంది ప్రజలను ఎక్కించుకొని ప్రమాదంగా వస్తున్న ఆటోను ఆపినట్లు చెప్పారు.తప్పును గుర్తించిన ఆటో డ్రైవర్ పోలీసులను బెదిరించాలని ఉద్దేశంతో పక్కనే ఉన్న ఎడమ కాలువలోకి దూకి ఆత్మహత్యాయత్నం చేయగా వెంటనే స్పందించిన స్థానికులు పోలీసులు అతని కాపాడి బయటకు తీసినట్లు చెప్పారు.ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపారు.

## 450 హామీలను అమలు చేయాలి

**ప్రజాపక్షం/వేములపల్లి:** ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెదమం భరత్ తహసిల్దార్ పుష్పలతకు సోమవారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఇప్పటివరకు అమలు చేయకపోవడం పట్ల అసంతృప్తిని వెళ్ళబుచ్చారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు జవ్వాజి సత్యనారాయణ,చలమల్ల సీతారాంరెడ్డి,మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ,మండల ఉపాధ్యక్షులు లేకిరెడ్డి ప్రసాద్ రెడ్డి,నిమ్మనగొట్టి మహేష్ పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి, మహిళా దినోత్సవం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలతోపాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పట్టణంలో వాసవీక్లబ్ డిస్ట్రిక్ట్ వీ104ఎ, రీజియన్ 9 లకుపమారపు పాండురంగయ్య ఆధ్వర్యంలో బాహుబలి క్లబ్, యూత్ క్లబ్, సీనియర్ సిటిజన్ క్లబ్, వనితాక్లబ్, కుసుమాంబ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధాబాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీషనవీన్‌లు మాట్లాడుతూ మహిళ సంక్షేమానికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ గవర్నర్ రాయపూడి భవాని, తిరునగరు పద్మావతి, వీరవెల్లి పద్మావతి, కొప్పు రమాదేవి, కొందూరు ఇందిరా, ఉప్పల విద్యాసాగర్, గట్టు రమేష్ పాల్గొన్నారు.





## ఎంపిని కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరిని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్తూ మార్గమధ్యలో మండల పరిధిలోని ఓ హోటల్ వద్ద రేణుక చౌదరి ఆగారు. ఈ సందర్భంగా ఆమెను మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు శాలువా కప్పి సన్మానించారు.

## చెట్లను పెంచి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చు



ప్రజాపక్షం/బీబీనగర్ : వచ్చే వర్షాకాల సీజన్‌లో మొక్కలను పెంచి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చని గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నర్సరీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు వర్షాకాలంలో రోడ్డు ఇరువైపులా చెట్లను పెంచి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. చెట్ల పెంచడంతోనే వాతావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చని అన్నారు. ఆయన వెంట ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి, వార్డు సభ్యులు మంగ అశోక్, పంజాల ప్రవీణ్ గౌడ్, కాసుల మహేష్ గౌడ్, ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్ పాల్గొన్నారు.

## కార్మికులకు సన్మానం



ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని చెట్లముకుందాపురం గ్రామంలో సోమవారం పారిశుద్ధ్య కార్మికులను గ్రామ సర్పంచ్ పొనుగోటి నరేందర్, గ్రామ పాలకమండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు భవాని, కృష్ణ, సంధ్య, సైదులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



ప్రజాపక్షం/మఠంగూడ :పాలమూరు ముద్దుబిడ్డ,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు,మఠంగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ సేవా భావం ఎల్లప్పుడూ ప్రజలకు దారిదీపంగా నిలుస్తుందని అన్నారు.

## 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: కుల మతాలకు అతీతంగా అందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని విద్యుత్ డీఈటీ రాజు నాయక్,1104 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వెంకటయ్య అన్నారు.రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం తెలంగాణ విద్యుత్ ఎంప్లాయీస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గొల్లగూడలో గల విద్యుత్ కార్మిక సంక్షేమ భవనంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైన పండుగని, ప్రశాంత వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఈఈ ప్రసాద్, యూనియన్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు డి. శ్రీనివాస్, గిరిజన అధ్యక్షుడు రాంబాబు, డివిజన్ కోశాధికారి షరీఫ్ పాషా,పర్వేజ్ కరీం, అయూబ్, షఫీ, సజ్జు పాషా, ముత్తయ్య, రోహిత్ రెడ్డి,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి




ప్రజాపక్షం/కోదాడ: కెజిబివి, సమగ్ర శిక్ష యూఆర్‌ఎస్ విభాగాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కనీస బేసిక్ పే అమలు చేయాలని టిఎస్ యూటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. ప్రతిఏటా రూ.1000 ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, హెల్త్‌కార్డులు మంజూరు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సమ్మె కాలపు 29 రోజుల వేతనాన్ని తక్షణమే చెల్లించాలన్నారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. డిమాండ్లు నెరవేర్చకుంటే మార్చి 20న చలో అసెంబ్లీ నిర్వహిస్తామని హెచ్చరించారు. సిఐటియు నాయకులు ముత్యాలు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, మండల బాధ్యులు శ్రీరంగరాజు, విక్రమ్‌రెడ్డి, సక్రు, బాలరాజు, నర్సింహారావు, ఆంజనేయులు, శ్రీనివాసరావు, బుచ్చయ్య, సమగ్ర శిక్ష ఉద్యోగులు శ్రీను, ప్రమీల, హైమావతి, వెంకటరమణ, సుజాత, సీతారాం, సురేష్ పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : పశ్చిమాసియా దేశంలో నెలకొన్న యుద్ధం కారణంగా గ్యాస్ సరఫరాలో అవాంతరాలు ఏర్పడి, గ్యాస్ సప్లయ్‌లో ఇబ్బందులు ఏర్పడడం వలన హోటల్స్ వారికి గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు కలుగుచున్నవని సోమవారం తలపెట్టిన బంద్ విజయవంతమైందని సూర్యాపేట పట్టణ హోటల్స్, పెట్టి వెండర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిళ్ళకంటి జానీ తెలిపారు. నిత్యవసర ధరలు పెరిగి వ్యాపారాలు నిర్వహించే పరిస్థితులు లేక బంద్ చేసినట్లు వివరించారు. బంద్‌లో హోటల్స్, టీ, టిఫిన్స్, ఫాస్టుఫుడ్ సెంటర్స్, గప్‌చుప్ సెంటర్లు, సమోస, మిర్చిబండీలు, రొట్టెల సెంటర్లు, క్రీ పాయింట్లు, బిర్యాణి సెంటర్ అందరూ పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో భవాని మెస్ శ్రీను, రజనీకాంత్, గాలి ప్రభాకర్, ప్రవీణ్, మురళి, రమేష్ శెట్టి, సాంబయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ జీతాలు చెల్లింపు

ప్రజాపక్షం/తుర్కపల్లి : మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బందికి నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించడం జరిగిందని గ్రామ సర్పంచ్ సోన్నాయిల రఘు తెలిపారు. ప్రజపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి, ఉప సర్పంచ్ ఆకుల బాలయ్య, వార్డు సభ్యులు తోడేటి సత్యనారాయణ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం): మండల కేంద్రంలోని కేజీబీవీ ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి కొత్త మహాదేవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.





## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు125వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు పోలిశెట్టి నర్సయ్య, మురారి శెట్టి మల్లేశం, శ్రీశైలం, శంకర్, హరినాథం, రమేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

ప్రజాపక్షం/బొమ్మలరామారం : మండలంలోని సోలిపేట గ్రామపంచాయతీ పరిధిలోని రాముని తండాలో ధీరావత్ కిషన్ నాయక్ ఇటీవల గుండెపోటుతో మరణించారు ఆయనది బీద కుటుంబం కావడంతో సోలిపేట సర్పంచ్ చిలువేరు పావని ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ వార్డుమెంబర్ల సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి పరామర్శించారు.



## గ్యాస్ పోయే..ఇండక్షన్ వచ్చే

ప్రజాపక్షం/నకిరేకల్:ఇరాన్ అమెరికా, ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో గ్యాస్ సరఫరా సమస్యలు తలెత్తడంతో ఇండక్షన్ స్టవ్‌లకు డిమాండ్ పెరుగుతోంది.నకిరేకల్ పట్టణంలో ఓ టీ స్టాల్‌లో గ్యాస్ సిలిండర్ అందుబాటులో లేకపోవడంతో నిర్వాహకుడు ఇండక్షన్ స్టవ్‌పై టీ తయారు చేసి కష్టమర్లకు అందిస్తున్న దృశ్యం ప్రజాపక్షం కెమెరాకు చిక్కింది.గతంలో డొమెస్టిక్, కమర్షియల్ సిలిండర్ తో వ్యాపారం సాగించిన వారు , ప్రస్తుతం గ్యాస్ కొరతతో ఎలక్ట్రిక్ స్టవ్‌ను ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా సమస్యలు చిన్న వ్యాపారులపై ప్రభావం చూపుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. భవిష్యత్తులో చిన్న వ్యాపారులకు ఇండక్షన్ స్టవ్‌లే దిక్కయ్యే పరిస్థితి నెలకొంటుందని చర్చ సాగుతోంది.

## 7 నెలలుగా జీతాలు లేవు



ప్రజాపక్షం/నందికొండ: మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు గత ఏడునెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం సమర్పించారు.తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండి.సలీం ఆధ్వర్యంలో 42 మంది కార్మికులు తమ సమస్యను వివరించారు.దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు బకాయి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో చౌడపల్లి శివ,బత్తుల భాస్కర్, వెంకటమ్మ,సుగుణ,కవిత,రామలక్ష్మి తదితరులుఉన్నారు.

## యుద్ధోన్మాదాన్ని నిరసించండి



ప్రజాపక్షం/కోదాడ: ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ సోమవారం కోదాడ పట్టణంలోని మసీదు ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా రాయపూడి చిన్ని మాట్లాడుతూ సామ్రాజ్యవాద అమెరికా ట్రంప్ నాయకత్వంలో తనతొత్తు ఇజ్రాయిల్‌తో కలిసి ఇరాన్‌పై చేస్తున్న యుద్ధం దుర్మార్గమైనదన్నారు. ఈ యుద్ధాన్ని అబ్బాయుదాలు తయారు చేస్తున్నారనే నేపంతో ఇరాన్‌పై దాడులకు తెగబడటం సరైన విధానం కాదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎస్‌కె నయీం, మౌలానా అబ్దుల్ ఖాదీర్, రషీద్ మౌలానా ముఫ్తి, టిపిటిఎఫ్ జిల్లా నాయకులు రాపర్తి రామనర్సయ్య, ఉదయగిరి, నర్సింహారావు, సత్యనారాయణరెడ్డి, ఖతార్ పాల్గొన్నారు.

## విశారదన్ అరెస్టు ప్రజాస్వామ్యానికి విఘాతం

ప్రజాపక్షం/గరిడేపల్లి: ఖమ్మం జిల్లా వెలుగుమట్లలోని భూదాన్ ఇండ్ల బాధితులకు సంపూర్ణ న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తున్న డాక్టర్ విశారధన్ మహారాజ్‌ను పోలీసులు అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విఘాతమని ధర్మ సమాజ్ పార్టీ బిసి, ఎస్సి, ఎస్టీ జెఎసి హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అవిరెండ్ల నాగేంద్రబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. వేలాది మంది కార్యకర్తలతో ఆందోళనకు వెళ్లకుండా కేవలం కలెక్టర్‌ను కలిసి నిరుపేదల సమస్యలను వివరించడానికి వెళ్తున్న ఆయనను అరెస్టు చేయడం భారత రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కుల ఉల్లంఘన అని అన్నారు.

# పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను వ్యతిరేకిస్తూ సిపిఐ నిరసన




**ప్రజాపక్షం/డిండి;** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం డిండి పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పెరిగిన ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరలు, తగ్గిన గ్యాస్ సరఫరాతో ప్రజలు సతమతమవుతున్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, మండల సహాయ కార్యదర్శులు శైలేష్, విజేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనయ్య, నవీన్, విజయ్, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** ఇరాన్ దేశంపై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని, యుద్ధం వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతుందని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య అన్నారు. సోమవారం నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, రైతు సంఘం నాయకులు తోకల రాంరెడ్డి, పల్లె మల్లారెడ్డి, నల్లవెల్లి ముత్యాలు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పొట్ట శంకరయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** యుద్ధాల పేరుతో ప్రజలపై భారాలు మోపే విధానాలు ఆపి అందరికీ వంట గ్యాస్ అందుబాటులో ఉండే విధంగాప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం చౌటుప్పల్ బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, బోయని యాదయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చిట్యాలః** ఇజ్రాయిల్ దేశానికి మద్దతుగా ఇరాన్‌పై అమెరికా చేస్తున్న దాడులను వెంటనే ఆపివేయాలని సిపిఐ మండల శాఖ కార్యదర్శి ఎండి అక్బర్, సహాయ కార్యదర్శి జిల్లా సత్యం అన్నారు. ఇరాన్‌పై దాడులకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో సోమవారం నాయకులు స్థానిక తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి షేక్ షరీఫ్, నాయకులు దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య, బొలుగూరి లింగయ్య, పసుల దేవేందర్ తదితరులున్నారు.

**ప్రజాపక్షం/మర్రిగూడ :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వైఫల్యంతోనే దేశంలో చమురు సంక్షోభం ఏర్పడిందని సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ విమర్శించారు. సోమవారం ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఆపాలని,గ్యాస్,పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ మర్రిగూడ చౌరస్తా వద్ద భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల భిక్షం రెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు జక్కల అంజయ్య, కొట్టాల సర్పంచ్ కలెట్ల లింగయ్య,మాజీ ఎంపిపి కొట్టం యాదయ్య,జిల్లా బాల





కిషన్,అబ్బనగోని కృష్ణయ్య,కర్నాటి అంజయ్య,బొల్లం యాదయ్య, కర్నాటి శేఖర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నాంపల్లి** :ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ యుద్ధ చర్యలు,పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను వ్యతిరేకిస్తూ సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజయ్య చారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరగడం,సరఫరా తగ్గిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్,మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ,మండల కార్యవర్గ సభ్యులు వెంకటయ్య, సత్తయ్యపాల్గొన్నారు.




**ప్రజాపక్షం/చండూరు** : సామ్రాజ్యవాద దురాక్రమణ లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నేతృత్వంలోని జియోనిస్టు కూటమి ఇరాన్‌పై దాడులు చేయడం అంతర్జాతీయ హక్కుల ఉల్లంఘన అని సిపిఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ చండూరు మండల సమితి ఆధ్వర్యంలో చండూరు చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి,అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తలకాయ లేని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య,మండల కార్యదర్శి నడపరాజు సతీష్ కుమార్,జిల్లా సమితి సభ్యులు తిప్పర్తి రాములు,మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య,మండల కార్యవర్గ సభ్యులు బరిగెల వెంకటేష్,దోటి వెంకన్న,జెల్ల శీను,గంట రమేష్ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : అమెరికా సామ్రాజ్యవాద ధోరణి, ట్రంప్ నియంతృత్వ విధానాల వల్ల ప్రపంచ శాంతికి విఘాతం కలుగుతోందని సిపిఐ నాయకులు ధ్వజమెత్తారు. ఇర్వా అమెరికా, ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను నిరసిస్తూ, గ్యాస్ కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, కొల్లూరు రాజయ్య, బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ సమస్యలను శాంతి చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పటికీ, ట్రంప్ యుద్ధోన్మాదంతో వ్యవహరించడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, పట్టణ కార్యదర్శి బబ్బురి శ్రీధర్, కార్యవర్గ సభ్యులు పెరబోయిన పెంటయ్య, బంగారి, మహిళా సమాఖ్య కార్యదర్శి ఆరే పుష్ప, ఏఐవైఎఫ్ కార్యదర్శి కంబాల వెంకటేష్, గీత పనివారల సంఘం కార్యదర్శి గుండు వెంకటేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండల కేంద్రంలో సీపీఐ మండల పార్టీ ఆధ్వర్యంలో ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న యుద్దాలు ఆపాలని, పెంచిన గ్యాస్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మండల పార్టీ, మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య ఆధ్వర్యంలో నిరసన తెలిపి, స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ ఎమ్మార్వోకు మెమోరాండం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల మాజీ కార్యదర్శి కలకుంట్ల సత్యనారాయణ, నాయకులు గుంటిపల్లి సత్తయ్య, బొట్టు







భూమయ్య, పకీరనాయక్, కట్కం మల్లేశ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో యుద్ధాలు ఆపాలని ప్రపంచ శాంతి వర్ధిల్లాలని కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కొరతలు నివారించాలని కోరుతూ ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ పెట్టుబడి దారి సామ్రాజ వర్గమైన అమెరికా డోనాల్ ట్రంప్ చేస్తున్న దాడులు నిలిపివేయాలని, అనేక దేశాలపై దాడులకు సూత్రధారి అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య, యాస బుచ్చిరెడ్డి, గుర్రం రాజమణి, సుల్తాన్ పురుషోత్తం, అంబోజు రాములు, దుర్గపతి నరసయ్య, మారుపాక యాదయ్య, ధనలక్ష్మి , గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై చిలుకూరు బస్టాండ్ సెంటర్‌లో గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేస్తూ రాస్తా రోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ కార్యదర్శులు సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, సిపిఐ నాయకులు, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ బాంబు దాడులను నిరసిస్తూ సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేసిన యుద్ధం, బీజేపీ ప్రభుత్వం విధానాల వైఫల్యంతో పెరిగిన గ్యాస్, చమురు ధరలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా పెరిగిన గ్యాస్ సరఫరాతో ప్రజలు సతమతమవుతున్నారని అన్నారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అంజనపెల్లి రామలింగం, బిల్లా కనకయ్య, ఎస్‌కె.షమీం, గువ్వల మట్టయ్య, సాలె జగన్, నగేష్, వెంకటేష్, ప్రమీల, ఈదయ్య, నాగరాజు, లక్ష్మ మ్మ, పద్మ, కోటేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని దైర్యపూరి తాండాకు చెందిన రమావత్ బుజ్జి, రాములు నాయక్ దంపతుల కుమారుడు పవన్‌కుమార్, సంతోషల రిసెప్షన్ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా మాజీ శాసనసభ్యులు రామవత్ రవీంద్రకుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.